జీడిగుంట రామచంద్రమూర్తి

భావాలు, కవితలు, వ్యాసాలు, కథనాలు

# తరంగిణి

# ఇందులో ....

1. భావతరంగిణి ------------------- 1

2. కవితాతరంగిణి ------------------ 9

3. వ్యాసతరంగిణి ----------------- 26

4. భక్తితరంగిణి ------------------- 97

5. కథనతరంగిణి ------------------108

# భావతరంగిణి

★ మనం జీవితంలో ఎందర్నో కలుస్తాం. అలాగే మనకూ ఎందరో తారసపడతారు... అయితే అందరూ జీవితాంతం మనతో కలసి రారు. కానీ, అందులో కొందరి పరిచయం అమృతఝరిలా తీయగా, మలయమారుతంలా హాయిగా మనల్ని అలరిస్తుంది. మన కష్టసుఖాల్ని వారితో పంచుకోవాలన్న ఆరాటం కలుగుతుంది.

*(జీవనవాహిని రేడియో నాటకానికి ముందు వ్యాఖ్యానం...... 1972)*

★ కొన్ని నిజాలు - 'నిజాలే' అని చాలామందికి తెలిసినా వాటిని తేలిగ్గా తీసుకుంటారు... కానీ, ఆ నిజాలే అనుభవంలోకి వచ్చినప్పుడు మనసంతా ఎందుకో ఆరాటంతో నిండిపోతుంది.... గుండె అంచులమాటున గూడుకట్టుకున్న బాధ, అది తీయని బాధేకావచ్చు - వెచ్చని కన్నీటిగా కరగి కళ్లల్లో కదుల్తుంది. ఆ కళ్ళు మూసుకుంటే- వాళ్ల 'గతంగది' తలుపులు తెరుచుకుని పాత జ్ఞాపకాలు హృదయపు వాకిటి ముందు నిలబడతాయి....

*(అమృతఝరి కథ - యువ - 1976)*

★ కొన్ని ఏళ్ళకు సరిపడ ఆశల్ని గుండెలో పెంచుకునే మనిషి మరునిమిషం ఏం జరుగుతుందోనని ఎందుకు ఆలోచించలేకపోతున్నాడు?... సూర్యచంద్రులు ప్రకృతికి కాపలా కాస్తున్నట్టుగా ప్రాణమూ మృత్యువూ మనిషికి కాపుకాస్తుంటాయి... గూటి లోపలి రామచిలుకలా ప్రాణం లోపల పదిలంగా వుంటే, భయపెట్టే భూతంలా మృత్యువు వెన్నంటి వెనుకనే వుంటుంది. పంజరంలోంచి ప్రాణం ఎగిరి పోగానే - పొంచివున్న మృత్యువు మనిషిని ఆబగా ఆక్రమించుకుంటుంది.... వేడిసూర్యుడు అస్తమించి చలువచంద్రుడు ప్రకృతిని జయించినట్టు!....

*(కళ్ళు కథనించి - ఆంధ్రప్రభ - 1978)*

★ 'నువ్వెక్కవలసిన రైలు ఓ జీవితకాలం లేటు' అని ఎవరో ఓ కవిగారన్నట్టు- 'మనం ఎదురుచూసే బస్సు ఈ జీవితకాలంలో రాదు' - అని అనుకోవాల్సిన పరిస్థితి వస్తూంటుంది ఒకోసారి!.... మనకు కావాల్సిన బస్సు ఒకవేళ వచ్చెనుపో-

★ ఇవాళ దయాగుణాన్ని కూడా అర్థించవలసిన దుస్థితి - మన సమాజంలో ఏర్పడిందంటే - మనలో స్వార్థగుణం ఎంతగా వేళ్లూనుకుపోయిందో ఆలోచించండి....

(అమ్మకోముద్దు)

★ అసలు మనం పెళ్లిచేసుకుని - సంసారాలుచేసి పిల్లల్నికన్నేది - కేవలం ఈ దేశజనాభాని పెంచటానికేనా?... పశుపక్ష్యాదుల్లా మనం కూడా మనపిల్లలు రెక్కలొచ్చి ఎగిరిపోగానే - మమతానురాగాల్ని మరచిపోవటానికేనా?... 'కుటుంబా'నికి అర్థం - 'కుటుంబవ్యవస్థ'కు పరమార్థం అంతేనా?....

(అశ్రుఘోష నాటకంనించి)

★ పూజలూ పునస్కారాలూ కావాల్సింది దేవుళ్లకీ దేవతలకీనయ్యా!... కానీ మనం మనుషులం!.... చీమూ నెత్తురూ వున్న మామూలు మనుషులం!... మనకి కావాల్సింది చిటికెడంత ప్రేమ - రవ్వంత ఆదరణ!...

(అశ్రుఘోష)

★ అమెరికాలోవుంటున్న మన పిల్లలంతా - ఇక్కడ తమ కన్నవాళ్లు కన్నుమూస్తే- రెక్కలు కట్టుకుని వాలవలసిందిపోయి 'తల్లిపోతే ఏం లాభం'?... 'తండ్రి పోతే ఎంత లాభం'? అని లెక్కలు కట్టుకుని - లాభనష్టాలు బేరీజు వేసుకుంటున్నారా?... బావుందయ్యా... చాలా బావుంది!.... అసలూ... మగపిల్లలకి తల్లిమీద వుండే మమకారం తండ్రి మీద వుండదయ్యా... అందుకే అన్నారు ఆస్థికోసం అబ్బాయిలూ, ఆప్యాయత కోసం అమ్మాయిలూ - అని...! అదే కనుక నేను పోయుంటే - వాళ్ళమ్మని ఓదార్చేందుకు వాడు ఈపాటికి వచ్చేవాడు కాదూ?

(అశ్రుఘోష)

★ ఎగురగలిగే సామర్థ్యాన్ని కలుగుచేసే రెక్కలు జ్ఞాపకాలైతే - ఆ జ్ఞాపకాల్ని మనసు తెరపై మళ్లీమళ్లీ ప్రతిబింబించేవి డైరీలు!....

('వెండితెరసాక్షిగా' నించి, 1992)

# జీవన గ్రంథం చివరిపుటల్లో...

ఆమె... అతనూ....!
భార్యా భర్తలు వాళ్ళిద్దరూ....
ప్రేమించి మరీ పెళ్లి చేసుకున్నారు!
పసిప్రాయంలో అమ్మా, నాన్నల్ని ప్రేమించారు....
పెరిగి పెద్దయ్యాక బంధుమిత్రుల్ని ప్రేమించారు...
పెళ్లి చేసుకున్నాక ఒకరినొకరు ప్రేమించుకున్నారు!
పిల్లలు పుట్టింతర్వాత వాళ్లనీ ప్రేమించారు...!
కానీ -
ఆ పిల్లలు పెరిగి పెద్దయ్యాక, చదువుల 'పద్ద'య్యాక
ఉద్యోగాల పేరుతో రెక్కలు తొడుక్కుని దేశపు సరిహద్దులే
దాటి వెళ్ళిపోయారు!
ఇక వాళ్ళిద్దరూ పువ్వులు పూయని మొక్కల్లా వెలవెలబోయారు...
ఆకులు రాలిన వృక్షాల్లా మిగిలిపోయారు!
జీవిత గ్రంథపు చివరి పేజీలు చదువుకునే సహాధ్యాయులయ్యారు...!
అతను -
శ్రీమతిని ఆహ్వానించాడు ఆప్యాయంగా...
పక్కనే చోటిచ్చాడు అభిమానంగా...
గుండెలకు హత్తుకున్నాడు ఆత్మీయంగా...!
ఆమె -
ముదిమి సిగ్గులా అతని ఎదపై ఒదిగిపోయింది
తమ దాంపత్య జీవిత పరిమళాల ఊసుల్ని కలబోసుకుంది
అతనితో కొనసాగిన ఏడడుగుల సాంగత్యపు అనుభూతుల్ని
తలబోసుకుంది....!
ఆ ఇద్దరూ -

# "రేపే ఉగాది!"

# అని అందరూ అంటున్నారు...

'ఉగాది' ఎందుకని కొందర్నడిగితే
ఆశలు రేపేటందుకంటున్నారు
ఆవేదన మాపేటందుకంటున్నారు
గమ్యం చూపేటందుకంటున్నారు

మరైతే -
మారుమూల సందుల్లో
ఆకలి విందులు భోంచేస్తూ
చీకూ చింతల పుంతల్లో
చీమూనెత్తురూలేని
చీకటి బతుకుల్ని చుట్టబెట్టుకున్న
ఎందరికో రాదెందుకు ఉగాది?.

అందరికీ సమానంగా విందుల్నీ - సరదా చిందుల్నీ
పంచని ఉగాదీ!
అందుకే రావద్దని శాసిస్తున్నాను
నువ్వొచ్చినా మాకు ఒరిగేదేమిలేదని రాసిస్తున్నాను.

నిలువెత్తు నిరుద్యోగం - ఆకాశమంత ఆకలీ
ప్రాంతీయ భేదాలూ కులమతాల వాదాలూ
నేలవిడిచి సాముచేస్తున్న ధరలూ
సమాజంలో స్వైరవిహారం చేస్తూంటే
చూద్దామని వస్తున్నావేమో!....

*(ఆకాశవాణిలో ప్రసారం - 1997)*

# నాడు హాస్య చక్రవర్తులు-
# నేడు మాత్రం తీపి గుర్తులు!

'నవ్వు నాలుగు విధాల చేటు' అనే మాట ఎవరన్నారో కాని అది శుద్ధతప్పని చెప్పాలి! నవ్వు నలభై విధాల స్వీటు! - అనటం ఎంతైనా సమంజసం... కాబట్టే, తెరమరుగై ఎంతకాలమైపోయినా ఎంతోమంది హాస్యనటుల పాత్రల్ని ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నాం!

మనం మనస్ఫూర్తిగా నవ్వుకోవటం ఓ వరమైతే- ఎదుటి వ్యక్తిని హాయిగా నవ్వించగలగటం ఓ ఆర్టు!.... కాదంటే ఓ స్పోర్టు!... పాత సినీమాపేర్లు చెప్పగానే రేలంగీ, రమణారెడ్డీ, పద్మనాభం, రాజబాబూ, ముమ్మందుగా ఎలా గుర్తొస్తారో- హిందీ సినీమాల గురించి చెప్పుకునేటప్పుడు - జానీవాకర్, మహమూద్, ప్రేమ్‌నాథ్ - మన స్మృతి పథంలో క్షణంపాటు మెరుస్తారు! వీళ్ళందరూ హాస్యచక్రవర్తులే!...

ఇవాళ సినీమాలకు హాస్యం కావాలేమోకానీ - హాస్య నటులక్కర్లేదు. లక్షలుపోసి హీరో హీరోయిన్లను కొనుక్కున్న తర్వాత - మొత్తం వాళ్ళనే వినియోగించుకోవాలన్న లక్ష్యం నిర్మాతల్లో ఏర్పడిందేమో - హాస్యంకూడా వాళ్ళిద్దర్తోటే పండిస్తున్నారు!... ప్రేక్షకులు కూడా ఎడ్జస్టపోయి అదే హస్య మనుకునే స్థాయికి ఎదిగిపోయారు!

అలనాటి హాస్య చక్రవర్తులు - తమ తీపి జ్ఞాపకాల్ని నెమరేసుకొంటూ - జీవిత సంధ్య నీరెండలో ప్రయాణిస్తున్నారు.

ప్రపంచానికి వాళ్ళంతా హాస్యచక్రవర్తులే అయినా... వాళ్ళల్లో కొందరి కళ్ళ వెనుక కన్నీళ్ళుండచ్చు - ఇంకొందరి జీవితాల్లో కలతలుండచ్చు... మరికొందరి మనసుల్లో చెప్పుకోటానికి బోలెడు కథలుండచ్చు!....

ఏ మనిషి జీవితంలో జరిగిన అద్భుతమైనా ఓ కథే!... రైల్లో 'స్వీట్లు' అమ్ముకునే కుర్రాడు - ఓ పెద్ద హాస్యరస రాజవుతాడని ఎవరైనా ఊహించగలరా?...

ఆ ఊహే నిజమైతే... అదో అద్భుతం!...

ఆ అద్భుతమైన హాస్యనటుడు... మరెవరోకాదు... మహమూద్! పన్నెండేళ్ళ వయసులో.... రైల్లో స్వీట్లు అమ్మిన మహమూద్‌కి ఓ కోరిక ఉండేది!... చాలా పెద్ద

## అక్షరాల మాంత్రికుడు - అలుపెరుగని పరిశోధకుడు

# ఆరుద్ర...

అమ్మ ఒడిలో పుట్టినా... పుస్తకాల బడిలో పెరిగి, సాహిత్యాన్ని ఉగ్గుపాలతో జీర్ణించుకుని.. ఈ ఆరవై అయిదేళ్ళ వయస్సులోకూడా ఒక పరిశీలకుడిగా-పరిశోధకుడిగా - సాహితీవనంలో వేళ్లూనుకున్న ఒక వటవృక్షం - ఆరుద్ర!...

ఆరుద్రకు అపారమైన ఆంధ్ర సాహితీ విజ్ఞానముంది!.... అద్వితీయమైన ప్రపంచ సాహిత్య పరిచయమూ వుంది!... పరిశోధనకృషీ విమర్శకదృష్టీ ఉన్నాయి. వీటన్నింటినీ మించి సరళమైన, సజీవమైన, సహేతుకమైన భాషలో రాయగల సామర్థ్యముంది. వ్యావహారికంలోని తెలుగు నుడికారం సొంపు, ఆయనకు వెన్నతో పెట్టిన విద్య!!

అందుకే ఆ శక్తి యుక్తుల్ని ఉపయోగించి సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని ఆయన అవలీలగా సంపుటీకరించగలిగారు. సుమారు ఆరు దశాబ్దాలపాటు ఎందరో విద్వాంసులు పరిశోధించి, ఏరి ఇచ్చిన రత్నాల్నీ, సేకరించిన పచ్చల్నీ... ఈ సంపుటాల్లో ఆయనెంతో అందంగా అమర్చారు.

1927 ఆగస్టు 31వ తేదీన - విశాఖపట్నంలోని 'భాగవతుల' వారింట పుట్టిన ఆరుద్ర అసలు పేరు 'సదాశివశంకరశాస్త్రి'. మొదట్లో అసలు పేరుతోనే రచనలు చేసినా... 1942 నించీ 'ఆరుద్ర' పేరుతో రాయటం ప్రారంభించారు!... ఇప్పుడు అదే ఆయనగారి అసలు పేరైంది!....

## పువ్వు పుట్టగానే....

1942 వరకూ ఆరుద్ర విశాఖపట్నంలోనే చదువుకున్నారు. పువ్వుపుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నవయస్సులోనే ఆయనకు సాహిత్యంపట్ల మక్కువ కలిగింది. 'ఫస్టుఫారం' చదివే రోజుల్లో ఆయన కథలూ, కవితలూ రాసేవారు. ఆరుద్ర తొలి రచన 'నా కలలు' - 1939 సెప్టెంబరు 'చిత్రగుప్త'లో అచ్చయింది. అప్పట్లో ఎన్నికల

# చిరంజీవి కృష్ణశాస్త్రి గారికి...!

నమస్తే!....

నేను మీకు గుర్తుండే వుంటాను. ఓ సారెపుడో పాతికేళ్ల క్రితం, మీరు హైదరాబాద్ ఆలిండియారేడియో స్టేషన్‌కి వచ్చారు. నేను స్క్రిప్టు రైటరుగా రేడియోలో చేరి అప్పటికి రెండు మూడేళ్లు అయ్యుంటుందేమో! అంతకుముందు మీరు, ఇంకా గోపీచంద్ గారు, మునిమాణిక్యం గారూ, స్థానం వారూ ఇలా ఎందరో మహామహులు కూడా ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో పనిచేశారని విన్న తర్వాత, నేనెంత గర్వంగా ఫీలయ్యానో! మీ అడుగుజాడలు కనిపిస్తాయేమోననీ, మీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వినిపిస్తాయేమోననీ - పిచ్చివాడిలా, అపుడపుడు స్టూడియోల్లో వెతుకుతూండేవాణ్ణి!

అలా వెతుకుతున్న రోజుల్లోనే - మీరు మదరాసు నించి ఏదో పనిమీద హైదరాబాదు వచ్చినట్టున్నారు. ఆకాశవాణిలో పనిచేస్తున్న మీ మేనకోడలు వింజమూరి సీతాదేవిగార్ని కలుసుకునేందుకు స్టూడియోలోకి వచ్చారు. మీరు పని చూసుకుని వెళ్లిపోతూంటే - 'కృష్ణ శాస్త్రిగారు వచ్చినట్టున్నారే' అని స్టూడియోలో వున్న మిత్రులు అనుకోవటం వినిపించింది. అప్పటికే మీరు మెట్లు దిగి వెళ్లిపోతున్నారు. నేను గబగబా మిమ్మల్ని చేరుకుని 'నమస్తే సార్' అన్నాను. మీరు నావైపు ప్రశ్నార్థకంగా చూశారు. నేనెవరో మీకు తెలియదు కదా! అపుడు నన్ను నేను పరిచయం చేసుకున్నాను. అప్పటికే మీకు గొంతు కేన్సర్ వచ్చింది. మెడచుట్టూ ఏదో బ్యాండేజిలాంటిది వున్నట్టు జ్ఞాపకం! మీరు మీ లాల్చీ జేబులోంచి పెన్నుతీసి - చేతిలో వున్న నోట్‌బుక్ తెరచి గబగబా ఏదో రాశారు. తర్వాత నాకు చూపించారు.

“నీ పేరు పరిచయమే! నువ్ కథలు రాస్తావు కదూ. ఇపుడు రేడియోలో చేరినందుకు సంతోషం. స్క్రిప్టురైటరు ఉద్యోగం ఛాలెంజింగ్‌గా వుంటుంది” అని రాశారు.

ఆనాటి మీ పరిచయాన్ని నేను ఇప్పటికీ మరచిపోలేదు. రేడియో, టీవీల్లో ఎపుడు 'మల్లీశ్వరి' పాటలు వచ్చినా - ఆనాటి మీ పరిచయం అందమైన, మీ రూపం - నా మనోనేత్రాల ముందు సాక్షాత్కరిస్తూ వుంటాయి.

# ప్రబోధాత్మక స్థాయినుంచి పరిశ్రమస్థాయికి ఎదిగిన సినిమా

థియేటర్లో సినిమా ప్రదర్శన ఉత్కంఠ భరితంగా సాగుతోంది... క్లైమాక్స్‌లో విలన్ కోట్లు విలువచేసే దొంగబంగారంతోపాటు - మేలిమి బంగారంలా మెరిసిపోయే హీరోయిన్‌ని కూడా కిడ్నాప్ చేసి హెలికాప్టర్‌లో పారిపోతున్నాడు... విలన్‌ని తరుముకుంటూ మోటార్ సైకిలు మీద వచ్చిన హీరో ఎయిర్‌పోర్టులోని అద్దాల తలుపుల్ని సైతం పగలగొట్టుకుంటూ జంప్‌చేసి అప్పుడే కదిలిన హెలికాప్టర్ తోక పట్టుకున్నాడు... హెలికాప్టర్ గాలిలోకి లేచింది. అయినా హీరో తన పట్టు వదల్లేదు. ఓ వైపు విలన్ తుపాకితో కాలుస్తున్నా - నేర్పుతో తప్పించుకుని హెలికాప్టర్ మీదనించి గాలిలో అలాగే పాకుతూ లోపలకు చొరబడ్డాడు! విలన్‌ను చితగ్గొట్టి దొంగ బంగారం వున్న సూట్‌కేసుని ఒక చేత్తో హీరోయిన్‌ని మరో చేత్తో, పట్టుకుని పేరాచ్యూట్ సాయంతో కిందకు వురికేశాడు.... ఈలోగా హెలికాప్టర్ ఓ కొండకు ఢీకొని మంటల్లో కాలిపోయింది. అందులో వున్న విలన్ ఆ మంటల్లోనే మాడి మసైపోయాడు!... 'కట్' చేస్తే హీరో తన చేతిలోని సూట్‌కేసుని పోలీసులకు అప్పగించి హీరోయిన్‌తో డ్యూయట్ పాడుతున్నాడు. కథ ఆవిధంగా సుఖాంతమైంది....

'క్లైమాక్స్'లో హీరోగారు చేసిన ఆ 'ఫైట్స్'కి సినిమాహాల్లో కూర్చున్న ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు...

ఆ సమయంలో -

హాల్లో ఓ మూల కూర్చుని సినిమా చూస్తున్న ఒక వ్యక్తి - ఆ సన్నివేశం అంతగా రక్తికట్టి ప్రేక్షకులచేత చప్పట్లు కొట్టించినందుకు సంతృప్తిగా నిట్టూర్చాడు.

ఆ వ్యక్తి హీరోకాదు... సదరు సినిమా తీసిన ప్రొడ్యూసరూ కాదు... డైరెక్టరు అంతకంటే కాదు... సినిమాలో హీరోకి 'డూప్'గా క్లైమాక్స్ సన్నివేశాన్ని రక్తికట్టించిన 'స్టంట్‌మాన్' - ఆ వ్యక్తి!...

# ధర్మం శరణం గచ్ఛామి

**ధర్మోరక్షతి రక్షితః**

భూమీ, ఆకాశం, నేల, గాలీ, నీరూ, సూర్యచంద్రులూ ఉన్నంతకాలం అజరామరమై నిలిచిపోయే వేదవాక్కు అది!

'ధర్మాన్ని మనం కాపాడితే - ధర్మం మనల్ని కాపాడుతుంది' - అని దానర్థం. ధర్మాన్ని కాపాడటమంటే - సర్వకాల సర్వావస్థల యందూ దాన్నే పాటించటమని చెప్పుకోవాలి.

ధైర్యం, ఓర్పు, మనోనిగ్రహం, శుచిత్వం, ఇంద్రియ నిగ్రహం, సత్యభాషణం, శాంతం - ఇవన్నీ ధర్మలక్షణాలు.

"అంగేన గాత్రం - నయనేన వక్త్రం - న్యాయేన రాజ్యం, లవణేనభోజ్యం-ధర్మేణహీనం- ఖలు జీవితం చ నరాజతే - చంద్ర మసా వినా నిశా!!" అన్నారు.

శరీరంలో ఏ అవయవం లోపించినా - ఆ శరీరం అందం రాణించదు. న్యాయం లేని రాజ్యం, ఉప్పులేని భోజనం, ధర్మహీనమైన జీవితం, చంద్రుడు లేని రాత్రీ- శోభించవు.

మనిషి జీవించటానికి ఎన్నో హంగులు ఉండవచ్చు. ఆ మనిషి అనుభవించటానికి ఎన్నో ఆర్భాటాలుండవచ్చు కానీ, ధర్మాన్ని పాటించకపోతే, ఆ మనిషి జీవితం నిరర్థకమవుతుంది. ధర్మతత్వాన్ని గ్రహించి తదనుగుణంగా నడుచుకునే మనిషి- 'మనీషి' కాగలుగుతాడు. ఓ మంచి మనిషి గురించిన ప్రస్తావన వస్తే 'ఆయనకేమండీ? ధర్మాత్ముడు!" అంటారు!

ధర్మాత్ముడు అంటే - కేవలం దానధర్మాలు చేసేవాడు మాత్రమే కాదు. కామాన్నీ క్రోధాన్నీ జయించి, పాత్రులకు దానం చేస్తూ, శాస్త్రజ్ఞానాన్ని తెలుసుకుంటూ తన కర్తవ్యాన్ని యథావిధిగా నిర్వర్తించేవారంతా ధర్మాత్ములే!

# ముక్తి ప్రదాతలు

ధర్మ సంస్థాపన కోసం, ప్రతి యుగంలోనూ భగవంతుడు ఎదో ఒక రూపంలో అవతరించినట్టుగానే, ఆ అంశతో ఎందరో మహాపురుషులూ, మహిమాన్వితులూ కూడా జన్మించి మానవుల్ని మోక్షమార్గంవైపు నడిపిస్తూంటారు....

'మహనీయుల సందర్శనం ఎటువంటి ఫలితాన్ని ఇస్తుందో తెలియచేయమని' ఓసారి నారదమహర్షి - శ్రీమన్నారాయణున్ని అడిగాడట.... అందుకు బదులుగా ఆయన, భూలోకంలోవున్న - ఓ గోశాలలోని పేడముద్దను చూపించి, 'అందులో వున్న పురుగు, నీ ప్రశ్నకు జవాబుచెప్తుంది. వెళ్లు!'' - అన్నాడు... నారదుడు ఆ పురుగును చేరుకుని ప్రశ్నించాడు... ప్రశ్నవినగానే - జవాబు చెప్పకుండా అది ప్రాణం విడిచింది... నారదుడు తిరిగి విష్ణువుని చేరి, విషయం చెప్పాడు... అప్పుడాయన భూలోకంలోని ఓ కుగ్రామంలోవున్న ఓ దేవాలయాన్ని చూపించి, ఆలయగోపురంపై నివశిస్తున్న ఓ నీలిరంగు పావురాన్ని అడిగి సందేహ నివృత్తి చేసుకొమన్నాడు... వెంటనే నారదుడు పావురాన్ని సమీపించి "పావురమా! మహనీయుల సందర్శనం ఎలాంటి ఫలితాల్ని ఇస్తుందీ'' - అని అడిగాడు... వెనువెంటనే ఆ పావురం కూడా గిలగిలా కొట్టుకుంటూ నేలకొరిగి మరణించిందిట!

నారదమునికి మతిపోయింది. 'శ్రీహరీ! ఏమిటీ పరీక్ష' అనుకున్నాడు. అప్పటికప్పుడు. మళ్లీ ఆయన్ని కలిసి - విషయం వివరించాడు. "అయితే ఒకపని చెయ్యి.... భూలోకం లోని కోసలరాజ్యానికి వెళ్లు... మరికొన్ని నిమిషాల్లో అక్కడి రాజాంతఃపురంలో మహారాణీ మగశిశువును ప్రసవించబోతోంది... ఆ శిశువు నీ ప్రశ్నకు జవాబు చెప్పగలుగుతాడు'' - అన్నాడు నారాయణుడు.

నారదుడు సంశయించాడు... అప్పటికే తన మూలంగా రెండు జీవాలు, మృత్యువాత పడ్డాయి!... ఇప్పుడు, ఆ శిశువు కూడా అలాగే మరణిస్తే- 'తనకు శిశు హత్యాపాతకం చుట్టుకుంటుంద'నుకున్నాడు.... అయినా మహావిష్ణువు మాటలో ఎదో

# ఇది కథకాదు సుమా !

***తెలుగు కథారచయితల్లో శ్రీ జీడిగుంట రామచంద్రమూర్తికి మంచి స్థానం వుంది. ఇప్పటివరకు వీరు రెండొందల కథలు, ఆరు నవలలు, 'వెండితెర సాక్షిగా' అనే పేరుతో సినీ పరిశ్రమకు సంబంధించిన వెతలు రాశారు. అనేక రేడియో నాటికలు, టీవి నాటికలు, సింగిల్ ఎపిసోడ్లు, టీవీ సీరియళ్లు రాశారు. అమెరికా అబ్బాయి అనే సినిమాకి కథ, మరో మాయాబజార్, పెళ్ళిళ్ళోయ్ పెళ్ళిళ్లు, ఈ ప్రశ్నకుబదులేది వంటి సినిమాలకి సంభాషణలు సమకూర్చారు. ఉత్తమ కథా రచయితగా 1992లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ జీడిగుంటగారి కంఠం కార్మికుల కార్యక్రమం వినే శ్రోతలకి బాలయ్యగా చిరపరిచితమైనది.***

***(ఎడిటర్)***

'ఆర్టీసీ' అంటే నాకో ప్రత్యేకమైన అభిమానం!

కారణం ఏమిటంటరా?

అందులో నామిత్రులు చాలామంది పనిచేస్తున్నారు. ఆ మిత్రుల్లో కొందరు రంగస్థల నటులున్నారు. కొందరు రచయితలున్నారు. ఇంకొందరు కవిత్వం, సంగీతం పట్ల అభిరుచి గలవారున్నారు. అందుకే, 'ఆర్టీసీ' అంటే - ''ఆర్ట్స్ - సీ'', అనగా 'కళా సముద్రం' అని ఆమధ్యెప్పుడో భాష్యం చెప్పాను.

అదలా వుంచితే -

'ఆర్టీసీ'లో 'ఆర్ట్సుకో' అని ఓ సాంస్కృతిక సంస్థ వుంది. దాంతో కూడా నా కంతో ఇంతో పరోక్షమైన సంబంధం వుంది. చాలాసార్లు ఆ సంస్థ నిర్వహించిన నాటకాలకు 'జడ్జి'గా పిలిచి గౌరవించారు. ఒకటి రెండుసార్లు ఆ సంస్థ నిర్వహించిన కథల పోటీకి న్యాయనిర్ణేతగా వుండమన్నారు. ప్రత్యేకించి నాచేత ఓనాటిక రాయించి (డాడీ! యూ ఆర్ గ్రేట్!) ప్రదర్శింపచేశారు.

# అభిమానులున్నారు జాగ్రత్త!

(కథాగమనం కోసం - కొంతమంది ప్రముఖ నటుల పేర్లు వాడుకోవటం జరిగింది ఈ కథలో... ఆ పేర్లు కాక మరే ఇతర పేర్లు వాడినా కథ రక్తి కట్టదని పాఠకులూ ఒప్పుకుంటారు. కాబట్టి - ఆ నటులూ, ప్రేక్షక మహాశయులూ అన్యథా భావించరని తలుస్తూ - ఈ రకం అభిమానులు కూడా ఎక్కడైనా వుండవచ్చునేమోనని వూహించి రాసిన గల్పిక ఇది - కేవలం పాఠకుల వినోదం కోసం....

...... రచయిత)

రాంబాబూ సోంబాబూ రిక్షాలో వెడుతున్నారు.

రిక్షా మలుపు తిరిగి మెయిన్ రోడ్డెక్కింది....

అంతవరకూ, హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాల్లో ఆ మధ్య విధించబడిన 'కర్ఫ్యూ' గురించి సాగిన వాళ్ళ సంభాషణ కూడా హఠాత్తుగా మలుపు తిరిగి సినిమాల మీదకు మళ్ళింది....

"దేవదాసు మళ్ళీ పుట్టాడు పిక్చర్ నువ్ చూశావా!" అడిగాడు రాంబాబు

"లేదు. అక్బర్ సలీం అనార్కలీ చూశాను!" - సోంబాబు చెప్పాడు.

"దేవదాసు మళ్లీ పుట్టాడు చూడవలసింది - నాగేశ్వరరావు అద్భుతంగా చేశాడు".

"మా ఫాదర్ చూశారు ఆ మధ్య - కానీ నచ్చలేదన్నారు".

"ఫాదర్స్ ఎవరికీ అలాంటివి నచ్చకపోవచ్చు. అసలు నన్నడిగితే 'ఫర్ అడల్ట్స్ ఓన్లీ' అన్నట్లు గానే 'ఫర్ ఫాదర్స్ ఓన్లీ' అంటూ ప్రత్యేకంగా తియ్యాలంటాను. మీ ఫాదర్ సరిగ్గా చూసి వుండకపోవచ్చు. నాగేశ్వరరావ్ స్టెప్స్ ఏం వేశాడనుకున్నావ్!"

"స్టెప్స్ చూడాలంటే అడవిరాముడు చూడాలి గురూ! పిచ్చెక్కిపోతుంది."

"ఎందుకనీ?... రామారావ్ అందులో పిచ్చి వాని వేషం వేశాడా?"

"ఛ.. ఛ!.. ఆ పిక్చర్ ఇంతవరకూ నువ్ చూడలేదంటే, నువ్వు అసలయిన పిచ్చివాడి వంటాను. నిన్నా భగవంతుడు కూడా క్షమించలేడు. 'ఆరేసుకోబోయి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tarangini**

* * *